క్లుప్తంగా

ఆర్టీసీ బస్సు సర్వీసులు పెంచండి



మెహిదీపట్నం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మొయినాబాద్: ఆర్టీసీ బస్సులు గ్రామానికి రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, బస్సు సర్వీసులు పెంచాలని మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ గ్రామస్తులు మెహిదిపట్నం డిపో మేనేజర్ కృష్ణమూర్తికి వినతిపత్రం అందజేశారు. సోమవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి, మల్లేశ్ గ్రామస్తులతో కలిసి డిపో మేనేజర్‌ను కలిశారు. గ్రామానికి ఆర్టీసీ బస్సులు సరిగా రాకపోవడంతో విద్యార్థులు, రైతులు, ప్రైవేటు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో బస్సు సర్వీసులను పెంచాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన మేనేజర్ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

అన్నదానం మహాదానం

ఇన్‌స్పెక్టర్ రామయ్య



రామయ్య దంపతులను సన్మానిస్తున్న గురుస్వాములు

నందిగామ: అయ్యప్ప మాలదారులకు అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని అయ్యప్ప ఆలయంలో స్వాములకు సోమవారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు 41 రోజుల పాటు కఠిన నియమాలు పాటిస్తూ దీక్ష చేస్తారని కొనియాడారు. అనంతరం రామయ్య దంపతులను గురుస్వాములు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు సుదర్శన్ గౌడ్, ఎంపీటీసీ సభ్యుడు దేపల్లి కుమార్ గౌడ్, నాయకులు పసుల బుచ్చయ్య, దేపల్లి అశోక్ గౌడ్, తుమ్మల నర్సింహులు యాదవ్ పాల్గొన్నారు.

భగవద్గీత ప్రచారం



గుంజల్‌పహాడ్‌లో భగవద్గీత ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులు

కొందుర్గు: త్రైత సిద్ధాతం–ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం గుంజల్‌పహాడ్‌లో భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రబోనంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాల ప్రాధాన్యతను వివరించారు. అనంతరం జ్ఞాన వేదిక కార్యవర్గ కమిటీ సభ్యుడు నాగ్యానాయక్ మాట్లాడుతూ సర్వ మతాలకు దేవుడొక్కడేనని, దైవ భక్తిని పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాలకొండ రెడ్డి, కిశోర్, బుచ్చిలింగం, శ్రీనివాసులు, కృష్ణయ్య, నీలిమా, కౌసల్య, అమ్ములు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

కొందుర్గు: కొందుర్గు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ జంగయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఆంజనేయులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే శంకర్ హాజరవుతారని, మండల స్థాయిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో రావాలని సూచించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమావేశానికి హాజరు కావాలనికోరారు.

పొలాలను కాపాడరూ..

నందిగామ: మురుగు నీరు నుంచి తమ పొలాలను కాపాడాలని చేగూరు గ్రామ రైతులు సోమవారం షాద్‌నగర్ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. చేగూరు శివారులోని సర్వే నం .382, 386తో పాటు 828 సర్వే నంబర్ల పట్టా భూముల్లో మురుగు నీరు ప్రవహిస్తోందని తెలిపారు. దీంతో పంట భూములు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆంజనేయులు, బాల కృష్ణయ్య, కావలి నర్సింహులు, ప్రభాకర్, రమేశ్, లింగమయ్య తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

తలకొండపల్లి: సీఎంఆర్‌ఎఫ్ పథకం నిరుపేదలకు వరమని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కుమ్మరి శంకర్ అన్నారు. మండల పరిధిలోని దేవునిపడకల్‌కు చెందిన అరుణమ్మకు రూ.75,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు శంకర్ చెక్కు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతి, పడకల్ రైతు సంఘం అధ్యక్షుడు అంజయ్యగౌడ్, విద్యా కమిటీ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ రవి, సత్యం, రామకృష్ణ, రామస్వామి, వెంకటేష్, రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ఎజెండా

నియోజకవర్గ పురోగతే లక్ష్యం

- షాద్‌నగర్ ప్రజల రుణం తీర్చుకోలేనిది
- పార్టీ కోసం పనిచేసిన వారికే భవిష్యత్తు
- సాక్షితో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్: అన్ని వర్గాల ప్రజల సహకారంతోనే అధికారం దక్కిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. తన గెలుపునకు కృషి చేసిన షాద్‌నగర్ ప్రజల రుణం తీర్చుకోలేదని అన్నారు. సాక్షి ఇంటర్వ్యూలో ఆయన తన అనుభవాలను పంచుకున్నారు.

ప్రశ్న: షాద్‌నగర్ ఎమ్మెల్యేగా మీ విజయానికి దోహదం చేసిన అంశాలేమిటి?

జవాబు: పలు సమస్యలతో అల్లాడుతున్న ప్రజలు, బీఆర్‌ఎస్ ప్రభుత్వ మోసానికి గురైన తెలంగాణ పోరాట యోధులు, నిరుద్యోగ సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్న యువకులు, సహకారం కరువైన అణగారిన వర్గాలు.. ఇలా అందరి సహకారమే నాకు అధికారాన్ని ఇచ్చింది. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాం. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలన్న ఆలోచన కూడా ప్రజల్లో కలిగింది. ఇవన్నీ నా విజయానికి దోహదం చేశాయని భావిస్తున్నాను. నియోజకవర్గాన్ని చిత్తశుద్ధితో అభివృద్ధి చేసి వారి రుణం తీర్చుకుంటాను.

ప్రశ్న: పార్టీ హామీలతో పాటు మీరు కూడా పలు హామీలు ఇచ్చారు. వాటిని ఎలా నెరవేర్చుతారు?

జవాబు: మున్సిపాలిటీ, గ్రామాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా గమనించాను. ప్రజలు కూడా సమస్యలను నా దృష్టికి తీసుకొచ్చారు. పరిష్కరిస్తానని హామీ ఇచ్చాను. ముఖ్యంగా పాఠశాలల్లో కనీస సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యల పరిష్కారానికి సొంత నిధులు ఖర్చు చేయడంతో పాటుగా వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలు తీసుకొని పరిష్కరిస్తాం.

ప్రశ్న: అభివృద్ధిలో ప్రతి పక్ష నేతలను ఏ విధంగా సమన్వయం చేస్తారు?

జవాబు: ఎన్నికల వరకే పార్టీలు. నాకు ఎవరితో బేదాభిప్రాయాలు లేవు. ఎవరిపై కక్ష సాధింపు చర్యలు ఉండవు. అందరినీ కలుపుకొని ముందుకు పోతాం. అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని కచ్చితంగా ఆహ్వానిస్తాం. సలహాలు, సూచనలు తీసుకుంటాం.

ప్రశ్న: నియోజకవర్గ అభివృద్ధికి అసెంబ్లీలో ప్రస్తావించనున్న అంశాలేమిటి?

జవాబు: విద్యా వ్యవస్థను పటిష్టం చేయాల్సి ఉంది. ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాలల ఏర్పాటు, సాగునీటి సమస్యలతో పాటుగా ఉద్యోగుల సమస్యలు, అదేవిధంగా గ్రామీణ రహదారుల పరిస్థితిని అసెంబ్లీలో ప్రస్తావించి సంబంధిత శాఖల మంత్రుల ద్వారా లక్ష్య సాధనకు కృషి చేస్తాను.

ప్రశ్న: పాత, కొత్త నాయకత్వాన్ని ఏ విధంగా సమన్వయం చేస్తారు?

జవాబు: పార్టీలో అంకితభావంతో పని చేసిన వారికి మొదటి ప్రాధాన్యం ఉంటుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తే ప్రతి ఒక్కరికీ మంచి భవిష్యత్తు ఉంటుంది.

ప్రశ్న: అసంపూర్తి పనులను పూర్తి చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

జవాబు: అసంపూర్తిగా ఉన్న పనులన్నింటిని అంకితభావంతో పూర్తి చేస్తాం. ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిధుల సేకరణలో ఉంది. ఇది పూర్తి కాగానే నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తాం.

ప్రశ్న: కొత్త ప్రభుత్వంలో బదిలీలు తప్పవేమోనని వివిధ శాఖల అధికారులు భావిస్తున్నారు. వారి విషయంలో అభిప్రాయం ఏమిటీ?

జవాబు: నిజాయితీగా పని చేసే అధికారులు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు. మా ప్రభుత్వ హయాంలో ఎలాంటి కక్షసాధింపులు ఉండవు. స్వేచ్ఛగా ఎవరి పని వారు చేసుకోవచ్చు. పాలనలో అధికారుల పాత్ర ఎంతో కీలకం. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలి.

భక్తిభావంతో మెలగాలి



పూజలో పాల్గొన్న కాలె యాదయ్య తదితరులు

ఎమ్మెల్యే కాలె యాదయ్య

శంకర్‌పల్లి: ప్రతిఒక్కరూ భక్తిభావంతో మెలిగి సన్మార్గంలో పయనించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సూచించారు. సోమవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపురంలోని జేఆర్‌ఆర్ కన్వెన్షన్ హాల్‌లో కౌన్సిలర్ జూలకంటి లక్ష్మమ్మ రాంరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో బుల్కాపురం మార్మోగింది. పూజలో యాదయ్య పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాపారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, కౌన్సిలర్ శ్వేత, బీఆర్‌ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్‌ఖన్నా, యువజన విభాగం అధ్యక్షుడు పాండురంగారెడ్డి, నాయకులు ప్రవీణ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, జూలకంటి వేణు, బాలకృష్ణ పాల్గొన్నారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

మొయినాబాద్ రూరల్: అయ్యప్ప నామస్మరణతో మండల పరిధిలోని కనకమామిడి గ్రామం మార్మోగింది. గ్రామంలోని అయ్యప్ప ఆలయ పంచమ వార్షికోత్సవంలో భాగంగా రెండో రోజు అయ్యప్ప స్వామిని గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు, భక్తులు, పండితులు కోలాటమాడారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు సుదర్శన్‌రెడ్డి, మర్రి రాంరెడ్డి, మర్రి నాగమల్లారెడ్డి, రాంరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జంగం రవి, భక్తులు పాల్గొన్నారు.

గెలుపోటములు సహజం

పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: స్థానిక సంస్థల ఎన్నికలపై నాయకులు దృష్టి సారించాలని పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి సూచించారు. సోమవారం మండల పరిధిలోని రాసుమల్లగూడ, నాగులపల్లి, ఎలికట్ట, పీర్లగూడ, చౌలపల్లి, కిషన్‌నగర్, హాజీపల్లి, చింతగూడ, నేరేళ్లచెరువు, బూర్గుల, కమ్మదనం, చిల్కమర్రి గ్రామాల్లో విష్ణువర్ధన్‌రెడ్డి పర్యటించి కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉండాలని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనను ప్రజలు ఎంతో ఆదరించారని తెలిపారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, లష్కర్ నాయక్, శివ, శ్యాంసుందర్‌రెడ్డి, లింగం, ఇస్నాతి గంగాధర్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

భూ రికార్డులు తారుమారు

తహసీల్దార్‌కు ఫిర్యాదు

శంకర్‌పల్లి: ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ చందిప్ప గ్రామస్తులు సోమవారం శంకర్‌పల్లి తహసీల్దార్ సరేందర్‌కు వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1953–54 సంవత్సరం నుంచి 2016 వరకు చందిప్ప గ్రామంలోని సర్వే నంబర్ 124లో 7–30 గుంటల భూమి ప్రభుత్వ భూమి అని రెవెన్యూ రికార్డుల్లో ఉందని తెలిపారు. అయితే 2017 నుంచి ఇనాం భూమిగా రికార్డుల్లో చూపిస్తోందని పేర్కొన్నారు. 2017లో ధరణి పట్టా పాస్ పుస్తకాలు తీసుకొని, రికార్డులను తారుమారు చేసి భూమి ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. భూమిని చదును చేస్తున్న వ్యక్తులను ప్రశ్నించినందున గ్రామస్తులపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 12వ తేదీన ప్రజావాణిలో మంత్రి కొండా సురేఖకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడాలని కోరారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



భవన నిర్మాణానికి విరాళం అందజేస్తున్న రాంచందర్

షాద్‌నగర్ రూరల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత పొందవచ్చని యాదాద్రి రజక సంఘం సొసైటీ ఉపాధ్యక్షుడు మహేందర్ అన్నారు. సోమవారం పట్టణంలోని రజక సంఘం కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యాదాద్రిలో నూతనంగా నిర్మిస్తున్న రజక సంఘం భవన నిర్మాణం కోసం రజక సంఘం తాలుక సీనియర్ నాయకుడు నందిగామ రాంచందర్ రూ.లక్ష 116 విరాళాన్ని అందజేశారు. భవన నిర్మాణానికి తమవంతు సహాయ సహకారాలను అందించేందుకు సంఘం నాయకులు స్వచ్ఛందంగా ముందుకు రావడం హర్షనీయమని మహేందర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ కుమార్, సంఘం నాయకులు హరినాథ్, నర్సింగ్‌రావు, రవీందర్, కృష్ణకుమార్, కిషన్, అరవింద్, రమేశ్, రవి, రాజేందర్, నర్సింగ్ రావు, చందు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను అలవర్చుకోండి

షాద్‌నగర్ రూరల్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని, తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. సోమవారం పట్టణంలోని లక్ష్మీనర్సింహా కాలనీలోని శివమారుతి గీతా అయ్యప్ప మందిరంలో మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనివాస్ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరేందర్ పాల్గొని.. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాల ధరించి, పూజలు చేయడంతో ఎంతో పుణ్యం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సర్వర్ పాషా, నాయకులు రాఘవేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, బసప్ప పాల్గొన్నారు.

ఉన్నత విద్యతో భవిష్యత్తు



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

మొయినాబాద్ రూరల్: ఉన్నత విద్యతో విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని ఇంటెలిజెన్స్ అప్లికేషన్ రిసర్చ్ బ్యాంకింగ్ టెక్నాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రవి అన్నారు. సోమవారం మండల పరిధిలోని విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో వైద్య, వ్యవసాయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అప్లికేషన్ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ రవి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మెరుగు పర్చుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నైపుణ్యాలను ఈ కార్యక్రమంలో విజేఐటీ ప్రిన్సిపాల్ సాయిబాబారెడ్డి, డీన్ పద్మజ, అకడమిక్ కో ఆర్డినేటర్ శ్రీలత, అడ్మినిస్ట్రేటర్ వెంకటాచలం, విద్యార్థులు పాల్గొన్నారు.

కరాటేలో ఆమనగల్లు విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అతిథులు

ఆమనగల్లు: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో నిర్వహించిన బండారి శాంతికుమార్ కప్ సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో ఆమనగల్లు పట్టణానికి చెందిన లిటిల్ స్కాలర్స్ టెక్నో హైస్కూల్ విద్యార్థులు బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించారు. కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చి నాలుగు బంగారు, ఏడు రజత, నాలుగు కాంస్య పతకాలు సాధించారని హెడ్‌కోచ్ మాస్టర్ సోను సోమవారం తెలిపారు. విజేతలకు ముఖ్య అతిథి బండారి శాంతకుమార్ పతకాలు అందించారు. ఈ పోటీల్లో అశోక్, చరణ్, చరణ్య, అభినేత్, రిషి, దారిక, లోకేశ్, క్రిష్, సాయితనూజ, రూపక్, బంటి వివిధ పతకాలను సాధించారు. విద్యార్థులను లిటిల్ స్కాలర్స్ టెక్నో హైస్కూల్ చైర్మన్ అల్లాజీగౌడ్ అభినందించారు.

క్రమశిక్షణ అలవర్చుకోవాలి

ప్రొఫెసర్ పురుషోత్తమ్‌రెడ్డి

మొయినాబాద్ రూరల్: విద్యార్థులు క్రమ శిక్షణతో మెలిగినప్పుడే లక్ష్యాలను అధిగమిస్తారని చైతన్య డిమ్డ్ టూ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సి.హెచ్.వి. పురుషోత్తమ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్ సమీపంలోని చైతన్య డిమ్డ్ టూ యూనివర్సిటీలో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఓరియంటేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్టేటివ్ అధికారి డాక్టర్ సాత్వికరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య రవీందర్, డీన్ రాజు, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

is hereby given that, Smt. M.Shailaja W/o M.Srinivas, aged about: 50 Yrs, Occu: House Hold, R/o: 3-41-371, Laxmi Nagar, Picket, Secunderabad who is the rightful owner of the property, which is an Plot No.48, 49, 50 in Sy No.51/A/2 situated at Singapur Village, Shankarpally Mandal, Rangareddy Dist. On October Month - 2023, when She was going from Shankarpally to Hyderabad in bus, forgot the folder containing the Original Sale Deed and Link Documents in the bus. The Document No.925/2017, Dated 25.11.2016 of the Original Sale Deed is above Mentioned Property of and was registered at Shankarpally SRO. The Link Deed details are 925/2017 Dated 25.11.2016, the search for the Bus was futile. Consequently, and FIR for the lost documents was lodged at PS on 11.12.2023. Further efforts to trace the same have been in vain and the documents are lost beyond recovery. Any person/s having found the above mentioned Original Sale Deed and Link Documents are requested to intimate at the below address and this Plot Nos.49 & 50 admeasuring 434 Sq.Yds is Now purchased My client M.Srihari Reddy S/o M.Srinivas Reddy R/o Hyd. if any objections pls contact with in Seven working Days (07 Days) to the below given Contact Details.

Sd/- Ananth Seth, Advocate
23-6-818/A, II floor, Bela, Rajpalnagar, Hyderabad-500065. Ph: 8142148273
Date: 18.12.2023

ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకోండి

పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం



ఆర్థికసాయం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

చేవెళ్ల: ఆపదలో ఉన్న ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకునేందుకు ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కమలాకర్ రావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి కోరారు. అల్లవాడ గ్రామానికి చెందిన ప్రధానోపాధ్యాయుడు అనంత్‌రెడ్డి ఇటీవల మృతి చెందారు. సోమవారం గ్రామంలో కుటుంబసభ్యులు దశదిన కర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి పీఆర్టీయూ సంఘం సభ్యులు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చెన్న కేశవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్, గౌరవ అధ్యక్షుడు నారాయణగౌడ్, సంఘం సభ్యులు మహేందర్‌రెడ్డి, బందయ్య, క్రిష్టారెడ్డి, రాములు, కృష్ణ, సత్తయ్యగౌడ్, వినోద్, పలు మండలాలల సంఘం నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అందరూ సహకరించాలి

- నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- అందరికీ అందుబాటులో ఉంటా
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గ్రామస్తులు, నాయకులు

కొత్తూరు: నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులకు రాజకీయాలకు అతీతంగా ప్రజలు, నాయకులు సహకరించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. సోమవారం ఆయన మండలంలోని పెంజర్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యాం సుందర్‌రెడ్డి, సర్పంచ్ వసుంధరమ్మను గ్రామస్తులు సన్మానించారు. తన గెలుపు కోసం కృషి చేసిన సర్పంచ్‌తో పాటు గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. షాద్‌నగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. స్థానిక పరిశ్రమల్లో యువతకు విద్యార్హతను బట్టి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, గిరిజన తాండల్లో మౌలిక వసతులు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు పథకానికి అపూర్వ స్పందన వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వసుంధరమ్మ, నాయకులు రమేశ్, సిద్ధార్థరెడ్డి, అంజమ్మ, జగన్, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సేవకుడిగా పనిచేస్తా

శంకర్ ఎమ్మెల్యేగా గెలవడంతో కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ తిమ్మాపూర్‌కు చెందిన సుమారు 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మొక్కులు తీర్చుకునేందుకు కాలినడకన తిరుమలకు బయలుదేరారు. తనపై అభిమానంతో పాదయాత్ర చేస్తున్న నాయకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. తనను ఆదరించి గెలిపించిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు నాయకుడిగా కాకుండా సేవకుడిగా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వస్పుల మహేందర్, పాశం కృష్ణ, హరినాథ్‌రెడ్డి, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, జనార్దన్ రెడ్డి, మల్లిక్, బాలు, శ్రీనివాస్, దయానంద్‌రెడ్డి, చిల్కమర్రి నర్సింలు, చైతన్య, శ్రీకాంత్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

షాద్‌నగర్: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని విద్యాశాఖాధికారులకు వీర్లపల్లి శంకర్ సూచించారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖపై ఎంఈఓలతో మండలాల వారీగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకట మాధవరావు, తహసీల్దార్ పార్థసారథి, ఎంఈఓ శంకర్, నాయకులు బాబర్‌ఖాన్, రఘు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘన సన్మానం

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని సమావేశ మందిరంలో సోమవారం వీర్లపల్లి శంకర్‌ను అంగన్‌వాడీలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఎంపీడీఓ వినయ్‌కుమార్, సీడీపీఓ నాగమణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కండి



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్: గ్రామాల అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని చరికొండలో గ్రామ పంచాయతీ నిధులు రూ.25లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను, రూ.5లక్షలతో చేపట్టిన డ్రైనేజీ పనులను సర్పంచ్ భారతమ్మతో కలిసి సోమవారం జెడ్పీటీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామాలు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహగౌడ్, ఉప సర్పంచ్ నరేశ్, లాయక్‌అలీ, జంగయ్య, సాబేర్, అంజి, నర్సింహ, శ్రీను తదితరులు ఉన్నారు.